జిల్లా జడ్జిగా బందెల అబ్రహాం

విశాలాంధ్ర-గిద్దలూరు : కొమరోలు మండలం, రెడ్డిచర్ల గ్రామానికి చెందిన, ప్రస్తుతం గుంటూరు కోర్టులో ఏ.పి.పిగా పనిచేస్తున్న బందెల అబ్రహం ఇటీవల జరిగిన జ్యూడిషల్ రిక్రూట్మెంట్‌లో జిల్లా జడ్జిగా సెలెక్ట్ అయిన విషయం తెలిసిందే. ఈయనను బుధవారం ఉదయం గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు స్థానిక బార్ అసోసియేషన్ హాలులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ యాసిన్ బాషా మాట్లాడుతూ గిద్దలూరు కోర్టులో న్యాయవాదిగా పనిచేసిన బందెల అబ్రహం జిల్లా జడ్జిగా సెలక్ట్ కావడం గిద్దలూరుకే గర్వకారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. మేరీ సారా దానమ్మ, ఏ. పి. పి. రఘునాద రావు మరియు న్యాయవాదులు పిడతల రాజశేఖర్ రెడ్డి, యస్.వి. భాస్కర్ రావు, కె.హిమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

అకాల వర్షానికి తడిసిన మిర్చి

- రూ.2లక్షలకు పైగా నష్టం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నుసుము శీను, రామకృష్ణారెడ్డి, బుద్దయ్య అనే రైతులకు చెందిన 15 క్వింటాళ్ల మిరపకాయలు కళ్ళములో ఆరబోసి ఉండగ మిరపకాయలు తడిసి ముద్దయ్యాయి. దీంతో రెండు లక్షలకు పైగా నష్టం వాటిలిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేజీబీవీలోకి ఇంటర్ విద్యార్థినిలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఇంటర్మీడియట్ నందు ఫెయిల్ అయిన విద్యార్థినిలను కనిగిరి నియోజకవర్గం చంద్రశేఖరపురం కేజీబీవీ పాఠశాల నందు మెమోరియల్ కోచింగ్ కొరకు వెలిగండ్ల ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఆధ్వర్యంలో బుధవారం చేర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు త్వరలో జరగనున్నందున మరోసారి విద్యార్థినులను పరిశీలించి పరీక్షల రాయించటం జరుగుతుందని ఆయా విద్యార్థులు అనంతరం ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారికి అవకాశం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఎంఈఓ దాస్ ప్రసాద్, ఎస్ఓ కొండమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుకు అందరి సహకారం అవసరం

విశాలాంధ్ర-తాళ్లూరు : వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని రకాల పథకాల అమలు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో బుధవారం ప్రజా ప్రతినిధులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు సంబంధించి 37 రకాల పథకాలను అమలుపరుస్తున్నదని, వీటి అమలకు అందరి సహకారం, సమన్వయంతో 100 శాతం అమలు సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ద్వారా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యంత్రాలు, యంత్ర పరికరాలు అందిస్తుందని వీటిని కలిసికట్టుగా అందరూ సమన్వయంతో ఉపయోగించుకొని లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అజ్మీర్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-మద్దిపూడి : జాతీయ ఉపాధి హామీ పనులకు మద్దిపూడికి అనుమతి లభించింది. ఆర్థిక సమస్య ప్రారంభంలో కావలసిన పనులు గురించి నెల రోజులు పట్టించుకోకపోవడం వల్ల కూలీలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై అధికారుల స్పందన వల్ల మద్దిపూడి పంచాయితీ పరిధిలోని, పొట్టి రెడ్డి పాలెం, దివాన్ చెరువుల్లో, పూడికతీత పనులు ప్రారంభించారు. తొలిరోజు బుధవారం 205 కూలీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, రాంబాబు, సర్పంచ్ కదిరి భాస్కరరావు, ఫీల్డ్ అసిస్టెంట్, యోనేష్ పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ కొలుపు

విశాలాంధ్ర - దొనకొండ : మండలంలోని రుద్ర సముద్రం గ్రామంలో పోలేరమ్మ కొలుపు రెండు రోజులుగా గ్రామస్తులు నిర్వహించారు. గ్రామంలో ప్రధానంగా పండించే మిరప పంట ఈ ఏడాది సమృద్ధిగా పండి మంచి ధర రావటంలో గ్రామస్తులు రెట్టించిన ఉత్సాహంతో కొలుపు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది ఇదే విధంగా పంటలు సమృద్ధిగా పండాలంటూ ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, పోలేరమ్మ పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. ట్రాక్టర్లపై వేడుకగా ఊరేగిస్తూ మేళ తాళాల నడుమ ఉత్సాహంగా గ్రామస్తులు కొలుపు జరుపుకున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామస్తులు ఇచ్చిన విందును ఆరగించారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : గుడిపాటిపల్లి గ్రామ పంచాయతీలో టిడిపి యువ నాయకుడు చేతల శ్రీనివాస్ చెల్లెలు వివాహ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్‌రెడ్డి, నియోజక వర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, శ్రేష్ఠ ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, మల్లె బోయిన రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, గోన బర్నబాస్ ఐటిడిపి గోన దేవ పాల్గొని ఆశీర్వదించారు.

'విశాఖ ఉక్కు' ఆంధ్రుల హక్కు

- ప్రయివేటీకరిస్తే గుణపాఠం తప్పదు
- వామపక్ష నేతల హెచ్చరిక
- విజయవంతంగా విశాఖ ఉక్కు మద్దతు రాస్తారోకో

విశాలాంధ్ర-ఒంగోలు : 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈరోజు ఒంగోలు సాగర్ సెంటర్లో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి, సీఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహింహించారు. వామపక్ష పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పే కేంద్ర బిజెపి ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో ,ఆదానీలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100% అప్పగించాలని కుట్రకు వ్యతిరేకంగా 810 రోజుల నుంచి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలో కొనసాగుతున్నాయి రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండుసార్లు బందు నిర్వహించాయన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినా ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు.స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాల్లో నడిచింది గత సంవత్సరం కూడా 30 కోట్ల టర్నోవర్ సాధించింది ఇటీవల కేంద్ర మంత్రి విశాఖ సందర్శించినప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకంపై ఉదయం ఒక మాట సాయంత్రం ఒక మాట చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మేదేనని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల రాజకీయ పార్టీల మరియు ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపహాస్యం చేస్తుంది. ఈ నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలంటే దాని విలువ కట్టాలి దానికోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలను ప్లాంట్ లోనికి రానివ్వలేదు 20 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ వాటాలు అమ్మాలని ప్రయత్నించిన ఇంతవరకు ఒక్క శాతం కూడా అమ్మ లేకపోయారంటే దానికి ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటమే కారణం,ముడి సరుకులు కొనటానికి డబ్బులు లేవని పేరుతో గత 15 నెలల నుంచి బ్లాస్ట్ ఫర్నిచర్ తో సహా అనేక ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసిందన్నారు.కేంద్రం బిజెపి ప్రభుత్వం కుట్ర వల్ల విశాఖ స్టీల్ నష్టాల్లో మునిగింది అందుకే నూరు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ స్టీల్ నడపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లను సొంత గనులున్నాయి కానీ విశాఖ స్టీల్ కు లేనందుకే ఈదుస్థితి ఏర్పడింది అనేది గమనించాల్సి ఉందన్నారు.అవసరం ఉంది ముడిసరుకు లేదా మూలధనం కొరతను అధిగమించడానికి ఆసక్తి కనబరిచే వారి కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జాతీయ అంతర్జాతీయ బిడ్డలను ఆహ్వానించింది కానీ కేంద్ర ప్రభుత్వం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా బిడ్ లోపాల్గొనకుండా మోకాలు అడగడం ద్వారా బిజెపి బండారం బయట పడిందన్నారు. ఏ ప్రైవేట్ కంపెనీకి బిల్డింగ్ తగ్గిన ఆ ప్రైవేట్ కంపెనీని పోసుకో కొనేస్తుంది విశాఖ స్టీల్ను ప్రైవేటుగా వారికి ఇవ్వాలని కేంద్ర లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రభుత్వ రంగం నేటికీ బలోపేతంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ స్టీల్ కంపెనీలకు వందల సంవత్సరాల సరిపడా ఇనుపక నిజం పుష్కలంగా ఉంది ఇనుపక నిజం పుష్కలంగా ఉందన్నారు. అందుకే కింద ప్రభుత్వం ఆధ్వర్యంలో సెయిల్ లేదా ఎండిసి కంపెనీలు కచ్చితంగా బిడ్ వేయడానికి అనుమతించాలి వారికే ముడి సరుకు సరఫరా ఒప్పందం చేయాలన్నారు. దీన్ని సాధించడానికి ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు,కె అంజయ్య, పోలేరయ్య, సిహెచ్ రామ్మూర్తి, తిరుపతయ్య, సిద్దయ్య, ఆర్ నాగేశ్వరరావు,ఎవై రెడ్డి,ఎద్దు రమేష్, సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రా మాల్యాద్రి , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి,సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు,ఇండిపెండెంట్ లేబర్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాసరి సుందరం, రైతు సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు చుండూరి రంగారావు, జజ్జూరి జయంతి బాబు, పెంట్యాల హనుమంతరావు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఒంగోలు నగర అధ్యక్ష సిహెచ్ రాంబాబు టి మహేష్ మున్సిపల్ నగర నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె యఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు.ఏఐయఫ్ టియు న్యూ జిల్లా కార్యదర్శి యం.యస్.సాయి ,ఐద్వా నాయకులు సయ్యద్ షమ్మీ ,కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వేసుపోగు బాలకోటయ్య, సిఐటీయు కార్యదర్శి బంకా సుబ్బారావు ,యస్ డబ్ల్యూ యఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ నాయకులు భీమవరపు సుబ్బారావు పాల్గొన్నారు. సుమారు అర్ధగంట సమయం వాహనాలు నిలిపి వేయటం జరిగింది.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కుల మత వర్గ విభేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే జగనన్న లక్ష్యమని శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని తలకొండపాడు సచివాలయం పరిధిలోని గడపగడపకు మన కార్యక్రమంలో భాగంగా ముందుగా తలకొండపాడులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెఫన్య వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి సచివాలయ కన్వీనర్ సుదర్శన్ మూల రాజశేఖర్‌రెడ్డి రవీంద్ర భాస్కర్ నారాయణరెడ్డి నరసింహం సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు సిబ్బంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాలంలో నగదు బదిలీలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని భోగనంపాడు పంచాయతీ నందు బుధవారం అంతర్జాలంలో నగదు బదిలీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాల దృశ్య ప్రతి ఒక్కరూ ఆన్లైన్ బ్యాంకింగ్ అలవాటు పడ్డారు ఇదే విధంగా భావించి కొందరు కేటుగాళ్లు కస్టమర్లను బురిడీ చేసి ఆన్లైన్ లోనే డబ్బులు కాజేసి ఘరానా మోసానికి పాల్పడుతున్నారు. ఇలాంటి మోసాలలో భాగంగా ప్రజలు దుకాణదారుడు అప్రమత్తంగా ఉండాలని మహిళా పోలీస్ సయ్యద్ తస్లీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో అంతర్జాలంలో నగదు మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాగ్రత్తలు పాటించాలని ఫోన్ పే గూగుల్ పే పేటియం అమెజాన్ పే వంటి యాప్‌లలో నగదు బదిలీ చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి అని తెలియజేశారు.

బాలినేనిని కలిసిన కనిగిరి వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డిని బుధవారము హైదరాబాదులోని ఆయన నివాసంలో కనిగిరి వైసీపీ నాయకులు, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, కల్లూరి రామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు బాలినేనికి వివరించారు. త్వరలో నియోజకవర్గం లో జరుగుతున్న సమీకరణాల గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బాలినేని అన్నట్లు దారపనేని తెలిపారు.

సోమిశెట్టి వివాహ వేడుకల్లో బీఎన్‌సీ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమిశెట్టి లక్ష్మి నారాయణ వివాహ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. మండల తెలుగు యువత నాయకులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహ రావు చౌదరి, పందిటి హరీష్‌లు హాజరై వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నాయకులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), ఇర్రి కోటిరెడ్డి,షేక్. ఖాజా రహంతుల్లా, గోళ్ళ వీరబాబు,డోలా శేషాద్రి, పాక వినోద్, మెంటా నరసింహ, సోమిశెట్టి శ్రీను, రాచూరి మురళి, బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని ఇస్మాయిల్ బిర్యాని హోటల్ వెనుక ఉన్న ఇంటిలో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలియడంతో స్థానిక ఎస్సై రామిరెడ్డి తమ సిబ్బందితో బుధవారం సాయంత్రం పేకాట ఆడుతున్న 6 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 14270 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

దళిత మైనర్ బాలిక కిడ్నాప్, అత్యాచార నిందితుడిని అరెస్ట్ చేయాలి

- దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత మైనర్ బాలికను మోసపు మాటలతో తీసుకెళ్లి, అత్యాచారం చేసిన అగ్రకుల నిందితుడిని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. అగ్రకుల నిందితుడి చేతిలో అత్యాచారానికి గురై గర్భం దాల్చి, ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న దళిత మైనర్ బాలికను, ఆమె తల్లిని నాగేంద్ర మంగళవారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. దళిత మైనర్ బాలిక తండ్రి చిన్నప్పుడే చనిపో యాడన్నారు. మద్దిపూడి మండలం పస్నూరు గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలికను, అదే గ్రామానికి చెందిన కిలారి వెంకట్రావు అనే అగ్రకుల వివాహితుడు మోసపు మాటలు చెప్పి, కిడ్నాప్ చేశారన్నారు. మాయమాటలు చెప్పి తన కుమార్తెను తీసుకెళ్లిన విషయం తెలియని బాలిక తల్లి మద్దిపూడి పోలీస్ స్టేషన్లో, తన కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు క్రైమ్ నెంబర్ 18/2023 గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేశారన్నారు. అయితే గ్రామంలో మైనర్ బాలికను వెంకట్రావు తీసుకెళ్లాడనే విషయం తెలిసినప్పటికీ, ఎస్సై అంకమ్మరావు నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు గాని, అరెస్టు చేసేందుకు గాని ప్రయత్నించ లేదన్నారు. పెళ్లయి, పిల్లలు ఉన్న నిందితుడు దళిత మైనర్ బాలికను తీసుకెళ్లటాన్ని ఎస్ఐ అంకమ్మరావు సీరియస్గా తీసుకోకపోవడం కుల వివక్ష అన్నారు. బాలికపై అత్యాచారం చేసి, ఆమె గర్భం దాల్చిన విషయం బయట పడడంతో, పోలీసులు గర్ల్ మిస్సింగ్ కేసును కిడ్నాప్ మైనర్ బాలికపై అత్యాచారం ఎస్సీ ఎస్టీ ఆక్ట్ సెక్షన్ల కింద ఆల్టర్ చేశారన్నారు. అగ్రకుల నిందితుడికి ప్రయోజనం చేకూరేందుకు, మైనర్ బాలిక గర్భాన్ని తొలగించేందుకు ప్రయత్నం జరిగిందన్నారు. తాను రిమ్స్‌కు వెళ్లి బాధితురాలుని పరామర్శించానన్నారు. అగ్ర కులానికి చెందిన నిందితుడ్ని అరెస్టు చేయకుండా, మద్దిపూడి ఎస్సై అంకమ్మరావు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య మాట్లాడుతూ, నీలం నాగేంద్రతో పాటు, తామందరం రిమ్స్‌కు వెళ్లడంతో, పోలీసులలో చలనం వచ్చిందన్నారు. దర్శి డిఎస్పి నారాయణస్వామి రెడ్డికి దళిత మైనర్ బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసు విచారణ బాధ్యతల్ని అప్పగించారన్నారు. అంతట అన్నయ్యలవ నాగేంద్ర రావు దర్శి డిఎస్పి నారాయణరెడ్డి ఫోన్ చేసి, కేసు రిజిస్టర్ అయ్యి మూడు నెలలు కావస్తున్న ఎందుకు అరెస్ట్ చేయలేదని, దళితుల మానప్రాణాలకు విలువ లేదా అని ప్రశ్నించారు.

నా భూమిని ఆన్లైన్‌లో నమోదు చేయండి

దళిత రైతు దేవ సహాయం ఆవేదన

విశాలాంధ్ర-కురిచేడు : న స్థానిక ఎస్సీ పాలెంకు చెందిన దళిత రైతు కంభంపాటి దేవ సహాయం నా భూమిని నాకు ఆన్లైన్లో ఎక్కించండి అంటూ బుధవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నేలపై పడుకుని నిరసన తెలియజేశాడు. దళిత రైతు తెలిపిన వివరాలు కురిచేడు గ్రామ సర్వేనెంబర్ 529/1 నెంబర్లో వారసత్వంగా 60 సెంట్లు భూమి వచ్చిందని ఈ భూమిని 2010 ఏప్రిల్ 17వ తేదీన ఆన్లైన్ యందు ఖాతా నెంబర్ 748తో నమోదు కాబడి పట్టాదారు పాసు పుస్తకంలో మంజూరు చేశారు. ఈ భూమి 2019 వరకు ఆన్లైన్లో ఎందుకు ఉందని తరువాత 2019లో రెవెన్యూ అధికారులు తొలగిం చారని అప్పటినుండి ఆన్లైన్లో ఎక్కించాలని 2021 నుండి రెవిన్యూ అధికారులు చుట్టూ తిరిగిన ఆన్లైన్లో నమోదు చేయలేదని కురిచేడు ఇన్చార్జి వీఆర్వో సర్వేర్ ఆల గోపి ఆన్లైన్ ఎక్కిస్తానని 7000 రూపాయలు లంచం తీసుకొని నమోదు చేస్తానని చేయలేదని కన్నీటి పర్యంతం అయినాడు. బుధవారం ఉదయం ఆలా గోపి ఐదువేలు తీసుకురా ఆన్లైన్ యందు ఎక్కిస్తాను తెలపడంతో ఉదయం స్థానిక కార్యాలయం ముందు ఎండలో పడుకొని రైతు నిరసన తెలియజేశారు. తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా కార్యాలయంలో లేకపోవడంతో సుమారు రెండు గంటలు ఎవరు చెప్పినా వినకుండా రైతు అలాగే పడుకున్నాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ హుటా హుటిన కార్యాలయం చేరుకొని సర్వేర్‌ని పిలిచి భూమిని పరిశీలించి నివేదిక సమర్పించాలని కోరారు. తర్వాత రైతుకు నచ్చజెప్పి పంపారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను డీఈఓ పరిష్కరించాలి

- ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఏపిటిజి నాయకులు పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులు చేసే ప్రసాదము తొలగించాలని, విద్యార్థులులేని ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు జాబితాను డైరెక్టర్ కార్యాలయానికి పంపాలని, ఆర్సీఎం యాజమాన్యంలో పనిచేసే ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, దొనకొండ కొమరోలు ఎర్రగొండ పాలెం మానేపల్లి మార్కాపురం పాఠశాలల్లో పనిచేసే అదనపు ఎయిడెడ్ ఉపాధ్యాయులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, కలెక్టర్ నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ నందు పాల్గొన్న ఉపాధ్యాయుల అర్జీలకు ప్రత్యేక కేటగిరి నెంబర్ కేటాయించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి కోరారు.

చిన్నారులకు సమ్మర్ స్పోర్ట్స్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోచింగ్ క్యాంప్ -2023ను ఎస్పీ మల్లికగర్గ్ ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రారంభించారు. మను గ్రూప్ సుబ్బారావు సహకారంతో పోలీస్ చిల్డ్రన్‌లకు టి షర్ట్స్ మరియు షాట్స్ లను జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఉల్లాసం, క్రీడల ఆసక్తితో పాటుగా వివిధ క్రీడల పట్ల నైపుణ్యత పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం సమ్మర్ హాలిడేస్‌లో ఈ క్యాంపును నిర్వహిస్తున్నా మని, ఈ సంవత్సరం మే 3 నుంచి మే 30 వరకు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 8.30 వరకు అలాగే సాయంత్రం 4.30 నుండి 6.30 వరకు చాల రకాల ఆటలు జరుగుతాయని, ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొనేందుకు అందరూ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పిల్లలు వేసవి సెలవులలో తమకు మక్కువ ఉన్న ఆటల్లో ప్రావీణ్యత సాధించేందుకు ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల్లో దాగి ఉన్న క్రీడా కౌశల్యాన్ని వెలికితీసేందుకు కృషి చేయాలని, క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో అవసరమని, చిన్నప్పటి నుండి ఆటలు ఆడటం, వ్యాయామాలు చేయుట వలన శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం, చేకూరుతుందని, అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. పిల్లలు వ్యాయామం, ఆటలు, పెయింటింగ్, డాన్సింగ్, సింగింగ్, రైటింగ్ మరియు ఇతర హ్యాబిట్స్ అలవర్చుకోవాలని, వారికి వివిధ క్రీడల్లో ఉన్న స్కిల్స్, నాలెడ్జి ని ఇతరులతో పంచుకోవచ్చని తద్వారా వారిలో క్రీడాతత్వాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమ్మర్ క్యాంపులో ఫుట్ బాల్, టగ్ అఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్ వంటి ఇండోర్/ అవుట్ డోర్ గేమ్స్ తో పాటు పెయింటింగ్, డ్రాయింగ్ తదితర మనోవికాసాన్నిపెంచే ఫన్నింగ్ గేమ్స్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ క్యాంపు ఒంగోలు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర, పోలీస్ చిల్డ్రన్స్ కమిటీ ప్రెసిడెంట్, వివిధ రంగాలలోని నిష్ణాతులైన బ్రేవ్ నేషనల్ క్రీడాకారులు పిల్లలకు కోచింగ్ ఇవ్వనున్నారు.

పామూరులో రాస్తారోకో

విశాలాంధ్ర-పామూరు : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు పిలుపులో భాగంగా బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మమ్మీ డాడీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి పాలపర్తి మస్తాన్‌రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి వెంకటరెడ్డి, ఇండ్ల. నరసింహారావు, మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి రాగిపాటి సూరిబాబు, ప్రసాద్, సురేష్, తోట అబిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ రాస్తారోకో

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రులు ఎన్నో త్యాగాలు పోరాట పటిమతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు నిరసనగా బుధవారం కనిగిరి చర్చి సెంటర్‌లో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో కార్మికసంఘాలు మానవహారం నిర్వహించి రాస్తారోకో చేశారు. ఐటియుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఆంధ్రులకు ఉందని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బీజేపీ ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన కంపెనీ ఫోస్కో, ఆదానికి అప్పగించాలన్న కుట్రను రవీంద్రబాబు వివరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఏపీ రవాణా రంగానికి వెన్నెముకని సంవత్సరానికి 720 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఉక్కు ఉత్పత్తి వలన ఎన్నో కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు బ్యాంగి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆంధ్రుల పోరాట పట్టిమకు ఆత్మగౌరవానికి సజీవ సాక్ష్యమైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీపరం కాకుండా 100 శాతం సామర్థ్యంతో ప్లాంట్ కొనసాగేలా ప్రజలందరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆర్నూరి కోటయ్య, కిరణ్, వెంకటేశ్వర్లు, తిరుపాలు, సిపిఐ నాయకులు షరీఫ్, పుట్టా సుబ్బారావు, బాలకోటయ్య, ప్రభాకర్, వెలుగొండయ్య, మాలకొండయ్య, నాగమ్మ ప్రజా సంఘాల నాయకులు కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా బుధవారం యర్రగొండపాలెంలోని పూలసుబ్బయ్య విగ్రహం ముందు రాస్తారోకో నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పే కేంద్ర బిజెపి ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో ఆదానిలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం అప్పగించాలనే కుట్రకు వ్యతిరేకంగా 800 రోజుల నుంచి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు కొనసాగుతున్నాయన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మాణాలు చేసిన ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాల్లో నడిచింది. గత సంవత్సరం కూడా రూ.30 కోట్లు టన్నోవర్ సాధించిందన్నారు. ఇటీవల కేంద్రమంత్రి విశాఖ సందర్శించి నప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకంపై ఉదయం ఒక మాట, సాయంత్రం మరో ఒక మాట చివరకు కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మేదేనని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపహాస్యం చేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాధం, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, సీపీఐ నాయకులు మొగిలి వెంక టేశ్వర్లు, కాశీపతి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఉడుముల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని రేగుమానుపల్లి పంచాయతీలో గల మర్రిపాలెం గ్రామంలో మాజీ సర్పంచి బక్కిరెడ్డి కుమారుడు వివాహ కార్యక్రమానికి బుధవారం కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు మీ వివాహ జీవితం సుఖసంతోషాలతో అన్యోన్యంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వరరెడ్డి, విఆర్ఓ లక్ష్మిరెడ్డి, వైసీపీ నాయకులు కే దిబ్బారెడ్డి, పాత్రికేయులు మువ్వ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్రికా విలేకరులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : పత్రికా రంగంలో విలేకరులది ప్రత్యేకమైన పాత్రని జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం అన్నారు. బుధవారం ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని మండలంలో విలేకరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు నిరంతరం వారి ప్రాణాల సైతం లెక్కచేయకుండా కృషి చేస్తారని వారన్నారు ఏటువంటి సమస్యనైనా సున్నితంగా తెలియజేస్తూ నొప్పించక ఒప్పించే విధంగా వారి సమస్యలను తెలియజేస్తున్నారని అన్నారు.

పట్టు పురుగుల పెంపకంపై అవగాహన

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని చందవరం రైతు భరోసా కేంద్రంలో రైతులకు పట్టు పురుగుల పెంపకంపై జిల్లా పట్టు పరిశ్రమ శాఖాధికారి డాక్టర్ పి.సుజయ్‌కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టు పురుగుల పెంపకం, మల్బరీ సాగులో మెళకువలు, లాభ నష్టాల గురించి వివరించటం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం పట్టు పరిశ్రమలో అందించే పథకాల గురించి ఆయన వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని, ప్రతి రైతు పట్టు పురుగుల పెంపకంపై ఆసక్తి పెంచుకుని ఆర్థికంగా ఎదగాలంటూ సుజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం ఏడీఎస్ నారాయణరెడ్డి, సర్పంచ్ వజ్రగిరి రాణి సాలోమన్, ఫీల్డ్ అధికారి సురేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్‌డీ రామకృష్ణని పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఎల్‌వి ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్.డి.రామకృష్ణను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు బుధవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు.

నర్ర మారెళ్లలోని ఆక్రమిత ప్రభుత్వ భూముల పరిశీలన

తహసీల్దార్ జ్వాలా నరసింహం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇన్నిమెర్ల రెవిన్యూ పరిధిలోగల నర్ర మారెళ్ళ గ్రామంలో ఉన్న పలు సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అనుభవిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన కొందరు తాసిల్దార్ ఎం జ్వాలా నరసింహం. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేసియున్నారు, తాసిల్దార్ గ్రామానికి వెళ్లి ఆక్రమిత, ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అనుమతులు లేకుండా ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు., గతంలో ఆ భూములకు సంబంధించి తాసిల్దారు విచ్చేసిన నివేదికను, భూమి స్థితి గురించి నివేదికను రెవెన్యూ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి రిపోర్టులను అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, వీఆర్వో తిరపతయ్య, విలేజ్ సర్వేయర్ మానస పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు చెప్పారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న వీరి సమస్యలను తెలుసుకోవడానికి తొలిసారి బుధవారం కలెక్టరేట్లో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పలువురు ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కూడా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. మొత్తం వందకు పైగా అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా విధుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ఇతర సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతామని ఈ సందర్భంగా వారికి జాయింట్ కలెక్టర్ భరోసా ఇచ్చారు. 15 రోజులలోగా వీటికి పరిష్కారం చూపుతా మన్నారు. పరిష్కారసాధ్యంకాని అర్జీలు ఉంటే అర్జీదారులను పిలిచి అందుకు కారణాలను కూడా వారికి తెలియజేస్తామని చెప్పారు. తమ కోసం ప్రత్యేక స్పందన నిర్వహణకు చర్యలు చేపట్టిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ. లకు ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, నారదముని, విపత్తుల నిర్వహణ డి.పి.ఎం. మాధురి పాల్గొన్నారు.

జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక డాక్టర్ శామ్యూల్ జార్జి కళాశాలలో ఇంజినీరింగ్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి పర్వతనేని చంద్రశేఖర్‌రెడ్డి, ట్రిపుల్ ఐటీ ఒంగోలు డైరెక్టర్ డాక్టర్ బి జయరామిరెడ్డి మరియు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కంప్లీషన్ సర్టిఫికేట్స్ మరియు వివిధ యమ్ఎన్‌సి లలో జాబ్స్ పొందిన వారికి ఆఫర్ లెటర్స్ అందచేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టెక్నాలజీ ని వినియోగించుకొని సమాజంలో బాధ్యత గల మంచి పౌరులుగా జీవించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ యమ్. మస్తానయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందిస్తున్న ఘనత జగన్‌దే

- మంత్రి ఆదిమూలపు సురేష్
- యర్రగొండపాలెం సచివాలయం-2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అందరికీ సంక్షేమ పథకాలు అందేలా సుపరిపాలన చేస్తున్న ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కొనియాడారు. బుధవారం యర్రగొండ పాలెం సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలతో జరిగిన లబ్దిని ప్రజలకు వివరించారు. పలు సమస్య లను అధికారులతో మాట్లాడి అక్కడి కక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవాత్మక నిర్ణయాలతో వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి విజయవంతంగా సీయం పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి వైయస్ జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో కూడా పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్లారని అన్నారు. వైయస్సార్ భరోసా, నేతన్న నేస్తం, అమ్మఒడి, కాపు నేస్తం, ఆసరా, చేయూత, విద్యా కానుక, వసతి దీవెన, విద్యా దీవెన, లాంటి పథకాలను ఆపకుండా పరిపాలన చేస్తున్నారని అన్నారు. గతంలో టిడిపి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క ఈ వాగ్దానం నెరవేర్చలేక పోయారని ఆయన విమర్శించారు. వైయస్సార్ అధికారంలో ఉన్న సమయంలో పొదుపు మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చారని అన్నారు. ఆయన తనయుడు మరో అడుగు ముందుకేసి సున్నా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, యర్రగొండ పాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడు, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి అరుణాబాయి పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా పంట నష్టం పరిహారమును అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య మాట్లాడుతూ మండలంలోని కంబాలదిన్నె పంచాయతీ రజాసాయిపేట చెరువులో పూర్తిగా నీరు ఉన్నప్పటికీ నిరుపయోగముగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయకట్టు సుమారు 200 ఎకరాలు ఉన్నప్పటికీ సాగు కు నోచుకోలేదన్నారు. ప్రధాన కాలువ పై బ్రిడ్జి శిధిలావస్థకు చేరి పడిపోయింది. ఈ విషయం అధికా రులు, పాలకులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన ఫలితం లేదన్నారు. శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ఇప్పటికైనా రైతుల ఘోషను ఆలకించి చెరువు ప్రధాన కాలువను పరిశీలించి బ్రిడ్జి నిర్మాణము పూర్తి చేయించి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెలిగండ్ల మండల రైతు సంఘం అధ్యక్షులు ఎం కాశయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, మండల టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి మద్దతుగా పోస్టు కార్డు ఉద్యమం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన నేతపై అనర్హత వేటు వేయడం దుర్మార్గపు చర్య అని యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్ పేర్కొన్నారు. బుధవారం జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ పోస్టు కార్డ్ ఉద్యమాన్ని స్థానిక ఏ బి యం హై స్కూల్ నందు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జోనల్ ఇంచార్జ్ తోడేటి సందీప్ మాట్లాడారు.

ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్

విశాలాంధ్ర - చీరాల : ఎందరో త్యాగమూర్తుల ఉద్యమాల ఫలితంగా విశాఖ ఉక్కు సాధించుకున్నామని ఆ హక్కును బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని, ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు అందరూ నడుంబిగించాలని సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు. బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై చీరాల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ పర్యవేక్షణ కమిటీ చీరాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాలు సిఐటియు, రాజకీయ పార్టీలు సీపీఐ, సిపిఎం, టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు మాట్లాడుతూ విదేశీ కంపెనీకు ఫోస్కోకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా అప్పజెప్పిన కేంద్ర బిజెపి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఈ పాటికే రెండుసార్లు బంద్ నిర్వహించారని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా అన్ని రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసినప్పటికి కేంద్రం పెడచెవిన పెట్టడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వసంతరావు, సిపిఎం నాయకులు ఎం బాబురావు,కొండయ్య,సిపిఐ నాయకులు ఎం వెంకట్రావు టిడిపి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు,కౌతరపు జనార్ధన్,జనసేన నాయకులు జశివరాం ప్రసాద్, అన్నవరం దిలీప్ కుమార్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

డామిట్.. కథ అడ్డం తిరిగింది

- హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం
- సమర్థవంతంగా దర్యాప్తు చేసి హత్యగా నిర్ధారించిన పోలీసులు
- మీడియాతో బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ధాన్యం వ్యాపారంలో పెట్టిన నగదు తిరిగి ఇవ్వక పోవటంతో హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి పోలీసుల దర్యాప్తులో దొరికిపోయి కటకటాలుపాలైన సంఘటన జిల్లాలోని అద్దంకిలో చోటు చేసుకుంది. జిల్లా పోలీసు ప్రధాన కార్యా లయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్యకు గల కారణాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఏనుగుపాలెంకు చెందిన ఓరుగంటిస్వామి అదే గ్రామానికి చెందిన దావులూరి రాంబాబు ఇరువురు స్నేహితులు కావటంతో వినుకొండ గోకనకొండ గ్రామంలో రైస్ మిల్లును అద్దెకు తీసుకుని వ్యాపారం ప్రారంభించారన్నారు. దావులూరి రాంబాబు ధాన్యం కొనుగోలు చేసేందుకు ఓరుగంటి స్వామికి రూ.1లక్ష నగదు ధాన్యం రవాణా కోసం ట్రక్కు ఆటోను కూడా ఓరుగంటిస్వామి పేరు మీద కొనుగోలు చేశాడనన్నారు. మిల్లు ప్రారంభించిన 20 రోజులకు ఓరుగంటి స్వామి ఆనారోగ్యంతో ఇంటికి వెళ్లిపోయి లక్ష నగదును తన స్వంత అవసరాల కోసం మృతుడు వాడుకున్నట్లు తెలిపారు. మృతుడు ఓరుగంటి స్వామి ఆరోగ్యం నుంచి కోలుకున్న తరువాత తన నగదు ఇవ్వాలని దావులూరి రాంబాబు ఓరుగంటిస్వామిని పలుమార్లు అడిగిన కాలయాపన చేస్తుండటంతో డబ్బులు ఎలాగైన తీసుకోవాలని లేదా హత్య చేయాలని నిర్ణయించు కున్నాడన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 8వ తేదీన స్వామికి ఫోన్ చేసి అడుగగా డబ్బులు ఎప్పుడు ఇచ్చేది రేపు చెపుతానని చెప్పి అదే రోజు సాయంత్రం ఫోన్ చేసి డబ్బులు అందలేదని చెప్పటంతో స్వామిపై కోపం పెంచుకున్న రాంబాబు సరదాగా బిర్యాని తిందాం అద్దంకి రా అని పిలిచి బిరియాని తీసుకుని అద్దంకి మేదరమెట్ల రోడ్‌లోని నల్లవాగు బ్రిడ్జి దాటిని తరువాత నిర్మానుషంగా ఉన్న ప్రదేశంలో ఇద్దరూ తెచ్చుకున్న బిర్యానీ తిన్నారన్నారు. అనంతరం రాంబాబు ఓరుగంటిస్వామిని డబ్బులు ఇవ్వమని గట్టిగా అడగ టంతో నా దగ్గర డబ్బులు ఇప్పుడు లేవు ఇచ్చినప్పుడు తీసుకో అని స్వామి కోపంగా చెప్పటంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగిందన్నారు. దీంతో వీరస్వామి తన బైకు ఎక్కి వెళుతున్న క్రమంలో రాంబాబు తన ఆటోతో బలంగా స్వామిని ఢీకొట్టాడన్నారు. స్వామి సోదరుడు శ్రీనివాసరావు ఇచ్చిన పిర్యాదు మేరకు తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిగా కేసు నమోదు చేయగా పోలీసుల విచారణలో హత్యగా ధృవీకరణకావటంతో రాంబాబుపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన హత్య కేసును సమర్ధవంతముగా దర్యాప్తు చేసి హత్య గావించబడినట్లు నిర్ధారించి ముద్దాయిని అరెస్ట్ చేసిన అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఎం.రోశయ్య, అద్దంకి ఎస్ఐ సమందర్వలి, హెడ్ కానిస్టేబుల్ జీ.అంజమ్మరావు, కానిస్టేబుల్ వై.వి.సాగర్ బాబులను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

పారిశుధ్య కార్మికులను వేధిస్తున్న వడ్డీ వ్యాపారి

విశాలాంధ్ర - రేపల్లె : పారిశుధ్య కార్మికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపా రులు అసలకు రెండురెట్లు కట్టినా ఇంకా ఇవ్వాలంటూ చెక్ బౌన్స్ కేసులు వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. బాపట్లకు చెందిన పిట్ల శ్రీనివాసరావు చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఉద్యోగులపైన జిల్లాకు ఒక చెక్కు చొప్పున బౌన్స్ చేస్తూ ఆర్థికంగా, మానసికంగా వేధింపులకు పాల్ప డుతున్నాడు. ఇతని వేధింపులకు ఎందరో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. రేపల్లె పురపాలకసంఘంలో పారిశుధ్య కార్మికునిగా జీవనం సాగిస్తున్న రెల్లి కులానికి చెందిన ముత్యాల లక్ష్మణరావు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తమ కుటుంబ ఖర్చుల నిమిత్తం ది.20-04-2014న బాపట్లకు చెందిన పిట్ల శ్రీనివాసరావు అనే వడ్డీ వ్యాపారీ వద్ద రూ.65000 అప్పుగా తీసుకున్నాడు. ఆ సమయంలో సదరు వడ్డీ వ్యాపారికి 11 ఖాళీ ప్రాంసరీ నోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన 7 ఖాళీ ఆన్‌లైన్ చెక్కులను, బ్యాంకు ఏటిఎం కార్డును ఇచ్చారు. గ్యారెంటీగా అతని అల్లుడు యర్రంశెట్టి వేంకటేశ్వరరావు, భార్య ముత్యాల గృహలక్ష్మి కి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు ఖాళీ చెక్కులు రెండు, ఖాళీ ప్రామిసరి నోటులు ఇచ్చారు. అప్పటి నుండి పిట్ల శ్రీనివాసరావు ప్రతి నెల లక్ష్మణరావు అకౌంట్ నుండి రూ.36000 డ్రా చేసుకునేవాడని తెలిపాడు. ఇలా డబ్బులు డ్రా చేసుకుంటూ సుమారు లక్ష్మణరావు తీసుకున్న రూ.6,50,000కు పిట్ల శ్రీనివాసరావుకు రూ.11 లక్షలు చెల్లించాడు. ఇక చెల్లించలేనని పలుమార్లు శ్రీనివాసరావును వేడుకున్న కనికరించలేదన్నారు. పిట్ల శ్రీనివాసరావు తన కుటుంబంపై కక్షకట్టి ఈ విధంగా మమ్ములను రోడ్డున పడవేశారని, డబ్బులు చెల్లించక పోతే చంపుతామని బెదిరిస్తున్నారని లక్ష్మణ రావు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు.

అకాల వర్షాలు..రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల పట్ల రైతులు ధాన్యాలను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట నూర్పిడిచేపట్టిన రైతులు తమ ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించు కోవాలన్నారు. కుదరని పక్షంలో ధాన్యంపై టార్ పాలిన్ పట్టాలను కప్పుకోవాలన్నారు. వీలు అవ్వకపోతే దానం తడిసిన పక్షంలో అలాంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు సంత మాగులూరు సిఐ బి.ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంతమాగులూరు సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం బల్లికురవ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఎస్సై వేమనకు సూచించారు. అనంతరం బల్లికురవ నాలుగు రోడ్ల కుడలిలో ప్రజలతో సరదాగా కాసేపు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించుకోవాలన్నారు.